

సాయిపల్లవి రాసిన మొదటి ప్రేమలేఖ!

RNI NO :Title-Code :-TELTEL02102

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దినపత్రిక

అనుక్షణం ప్రజలపక్షం...



WANTED

రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త దిన పత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని అన్ని జిల్లా, మండల, కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను.

ఎడిటర్ : బిర్రు కరుణాకర్

Cell: 9701249103



ప్రచురణ : హైదరాబాద్, మంగళవారం 13-2-2024 సంపుటి :01 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ సంచిక : 142 పేజీలు : 4 వెల : 5-00



# కేఆర్ఎంబీపై అర్జెంట్‌గా తీర్మానం

- నిండు సభలో హ్యాండ్సప్
- ప్రాజెక్టులను అప్పగించబోమంటూ
- కేంద్రానికి అసెంబ్లీ ఏకగ్రీవ వినతి
- కేసీఆర్ వ్యూహంతో కాంగ్రెస్ సర్కార్‌కు ముచ్చెమటలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 12 జర్నలిస్ట్ వార్త**
కృష్ణా జలాలపై కేసీఆర్ గొంతు విప్పడం వల్లే.. బీఆర్ఎస్ పార్టీ నల్లగొండలో సభ పెట్టబోతున్నది కాబట్టే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నదని అన్నారు. పదేండ్ల కేసీఆర్ పాలనలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్టులు అప్పగించలేదని, కానీ కాంగ్రెస్ వచ్చిన రెండు నెలల్లోనే అప్పగించడానికి అవసరమైన అన్ని సంతకాలు పెట్టి వచ్చారని విమర్శించారు. దీన్ని కప్పిపుచ్చుకునేందుకు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఎంత లొల్లి పెట్టినా, అరిచినా ఇది దాగని సత్యమని పేర్కొన్నారు. తీర్మానంలోని రెండు, మూడు అంశాలపై మాజీ మంత్రి హరీశ్‌రావు అభ్యంతరం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం అనే పదాన్ని తొలగించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన తీర్మానానికి బీఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నదని స్పష్టం చేశారు.

**అది అవాస్తవాల పుస్తకం**

కాంగ్రెస్ ప్రభుత్వం పవర్ పా యింట్ ప్రజెంటేషన్ ద్వారా కృష్ణా జలాలపై తప్పుడు ప్రచారం చేస్తే.. ప్రజలకు, సభకు నిజాలు చెప్పేం దుకు తమకు కూడా ప్రజెంటేషన్‌కు అవకాశం ఇవ్వాలని కోరితే ఇవ్వకపోవడం బాధాకర మని హరీశ్‌రావు పేర్కొన్నారు. 'కృష్ణానది ప్రాజెక్టులపై వాస్తవాలు' పేరుతో ప్రభుత్వం సభ ముందు ఉంచిన పుస్తకానికి 'అవాస్తవాలు' అని పేరు పెడితే సరిగ్గా ఉండేదని అన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం చెప్పిన అబద్ధాలకు, అవాస్తవాలకు తనదైన శైలిలో సమాధానం చెప్పారు. అవాస్తవం 1: కేంద్ర జల్‌శక్తి అధ్యక్షతన 6-10-2020న జరిగిన రెండో అపెక్స్ కమిటీలో గత ప్రభుత్వం, సీఎం కేసీఆర్ ప్రాజెక్టుల అప్పగింతపై ఒప్పుకొన్నారు. వాస్తవం: కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన మీటింగ్ మినిట్స్ ప్రకారం నీళ్ల వాటా లెక్క తేల్చే వరకు కేఆర్ఎంబీ పరిధిని నిర్ణయించే ప్రశ్నే ఉత్పన్నం కాదని, ట్రిబ్యునల్ అంశం సుప్రీంకోర్టులో ఉన్నదని పేర్కొన్నారు.అవాస్తవం 2: కేంద్ర ప్రభుత్వం కేఆర్ఎంబీ



నోటిఫికేషన్‌ను గత ప్రభుత్వం సవాల్ చేయలేదు. ఫలితంగా ఈ నోటిఫికేషన్ అమల్లోకి వచ్చింది. ఈ నోటిఫికేషన్‌కు అనుగుణంగా కృష్ణా ప్రాజెక్టులను అప్పగించేందుకు అప్పటి ప్రభుత్వం మొగ్గు చూపి చర్యలు తీసుకొన్నది.వాస్తవం: ఇది తప్పు అనడానికి ప్రస్తుత ఇరిగేషన్ కార్యదర్శి రాహుల్ బొజ్జా రాసిన లేఖనే సాక్ష్యం. కేఆర్ఎంబీ 17వ సమావేశం మినిట్స్ ప్రకారం కేఆర్ఎంబీ విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్‌ను రివ్యూ చేయాలని, దీనిపై నిర్ణయం తీసుకొనే అధికారం లేదని, దీన్ని అపెక్స్ కమిటీకి రెఫర్ చేయాలని మినిట్స్‌లో స్పష్టం చేశారు.

# 'పేటీఎం' మీద చర్యలపై తగ్గేది లేదు..

## బాగా ఆలోచించే నిర్ణయాలు తీసుకుంటాం

## ఆర్‌బీఐ గవర్నర్ దాస్ స్పష్టీకరణ



న్యూఢిల్లీ:జర్నలిస్ట్ వార్త పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ (పీపీబీఎల్)పై ప్రకటించిన చర్యలను పునఃసమీక్షించే ప్రసక్తే లేదని రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ శక్తికాంత దాస్ స్పష్టం చేశారు.అన్నీ ఆలోచించిన తర్వాతే తాము నిర్ణయాలు తీసుకుంటామని తెలిపారు. తమ ప్రధాన లక్ష్యం కస్టమర్లు, డిపాజిటర్ల ప్రయోజనాలను కాపాడటమే తప్ప.. తాము పేటీఎంకి వ్యతిరేకమేమీ కాదని ఆయన పేర్కొన్నారు.

ఫిన్‌టెక్ రంగానికి ఆర్‌బీఐ ఎల్లప్పుడూ తోడ్పాటు అందిస్తూనే ఉందని, పరిశ్రమ మరింత వేగంగా వృద్ధి చెందాలన్నదే తమ ఆకాంక్ష అని దాస్ తెలిపారు.'అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకున్న తర్వాతే పీపీబీఎల్‌పై చర్యలు తీసుకున్నాం. కస్టమర్ల సందేహాల నివృత్తి కోసం ఈ వారంలోనే ఎఫ్ఏక్యూలను జారీ చేస్తాం' అని ఆర్‌బీఐ సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ల 606వ భేటీలో పాల్గొన్న సందర్భంగా దాస్ తెలిపారు. పదే పదే నిబంధనలను ఉల్లంఘిస్తోందన్న ఆరోపణల వల్ల దాదాపు అన్ని కార్యకలాపాలను నిలిపివేయాలంటూ పీపీబీఎల్ మీద ఆర్‌బీఐ ఆంక్షలు విధించడం తెలిసిందే. ఇవి ఫిబ్రవరి 29 తర్వాత నుంచి అమల్లోకి వస్తాయి. ఈ నేపథ్యంలోనే దాస్ స్పందన ప్రాధాన్యం సంతరించుకుంది.



# జీఓ నం.46 రద్దు అసాధ్యమన్న అధికారులు

- కొత్త నోటిఫికేషన్లపై అసెంబ్లీలో చర్చించాలని సీఎం నిర్ణయం
- ఇప్పటికే నియామక ప్రక్రియ పూర్తయినందున
- అధికారుల సూచన మేరకే ముందుకెళ్లాలని రేవంత్ నిర్ణయం

**హైదరాబాద్: జర్నలిస్ట్ వార్త**
అసెంబ్లీలో చర్చించి కేబినెట్ సబ్ కమిటీ ద్వారా జీవో46 రద్దుపై నిర్ణయం తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్ణయించారు. కొత్త నోటిఫికేషన్లకు సంబంధించి జీవో 46 రద్దు సాధ్యాసాధ్యాలను పరిశీలంచాలని సీఎంకు అధికారులు సూచించడంతో రేవంత్‌రెడ్డి ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. పోలీస్ నియామకాల్లో జీవో నెం.46 రద్దు సాధ్యాసాధ్యాలపై చర్చించేందుకు జూబ్లీ హిల్స్ లోని తన నివాసంలో హైపవర్ కమిటీతో రేవంత్ రెడ్డి సోమవారం రాత్రి సమావేశమ య్యారుమంత్రి శ్రీధర్ బాబు, అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి, అదనపు అడ్వకేట్ జనరల్ రంజిత్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, డీజీపీ రవిగుప్తా తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

త్వరలో కొన్ని ఉద్యోగాలకు నియామక పత్రాలు జారీ చేయనున్న నేపథ్యంలో తీసుకోవాల్సిన చర్యలపై ఎలా ముందుకు వెళ్లాలన్న అంశంపై అడ్వకేట్ జనరల్ సలహా సూచనలను సీఎం రేవంత్‌రెడ్డి కోరారు.

# వైకాపా పాలనలో అభివృద్ధి శూన్యం

**అమరావతి: జర్నలిస్ట్ వార్త** వైకాపా పాల నలో రాష్ట్రంలో అభివృద్ధి జరగలేదని ఏపీ భాజపా అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి విమర్శిం చారు. ప్రభుత్వ పనితీరులో లోపాలను ప్రస్తావించిన వారిపై అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేసి భయాందోళనలకు గురిచేస్తు న్నారన్నారు.విజయవాడ భాజపా కార్యాలయంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి సమావేశంలో ఆమె పాల్గొన్నారు.కేంద్ర ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం తమవిగా ప్రచారం చేసుకుం టుందని విమర్శించారు. సీఎం వైనాట్ 175 నినాదం వెనుక భారీ కుట్ర ఉందని.. వచ్చే ఎన్నికల్లోనూ దొంగ ఓట్లతో లబ్ధిపొందాలని చూ స్తున్నా రని ఆరోపించారు. వైకా పా తమ అభ్యర్థులతోపాటు ఓటర్లను కూడా ఒక చోటు నుంచి మరొక చోటుకు బదిలీ చేస్తోందని ఆరోపించారు. పార్టీ నేతలు, కార్యకర్తలు, ప్రజలంతా అప్రమ త్తంగా ఉండి వీటిని నిలువరించాలని కోరారు. ఈనెల 20 నుంచి 29 వరకు అసెంబ్లీ నియోజకవర్గాల స్థాయిల్లో ప్రజాపోరు యాత్ర నిర్వహిస్తామని చెప్పారు. ప్రధాని నరేంద్రమోదీ పాలన, నాయకత్వం



పట్ల ఆకర్షితులై ఆరు జిల్లాల్లో పారిశ్రా మికవేత్తలు, ఇతర పార్టీల నాయకులు భాజపాలో చేరుతున్నారని తెలిపారు. ప్రకాశం, చిత్తూరు జిల్లాల నుంచి ఏలూరు రామచంద్రారెడ్డి, కావూరి వాసు, ఐనాబత్తిన సుబ్బారావు, ఖాదర్ వలీసబ్బీ, రామ చం ద్రారెడ్డి తదితరులకు పురందేశ్వరి భాజపా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# అసెంబ్లీలో మంత్రి ఉత్తమ్ చెప్పేవన్నీ అవాస్తవాలే

- కేఆర్ఎంబీపై తీర్మానం ఘనత బీఆర్ఎస్?దే:
- చలో నల్లగొండ పిలుపుతోనే సర్కారు కదిలింది
- పత్రికల్లో వార్తలు వచ్చినా ఖండించలేదెందుకు
- రాహుల్ బొజ్జా లేఖల్లోనే సమాధానాలున్నాయ్
- మాజీ మంత్రి హరీశ్ రావు



**హైదరాబాద్: జర్నలిస్ట్ వార్త,** నీటిపారు దలశాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి సభలో అన్నీ అవాస్తవాలే చెప్పారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. ఇవాళ అసెంబ్లీలో మాట్లా డుతూ.. సర్కారు కేఆర్ఎంబీపై చేసుకున్న ఒప్పందాలను నిరసిస్తూ.. తాము నల్లగొండలో సభకు ఏర్పాటు చేస్తున్న తరుణంలో అసెంబ్లీలో బిల్లు పెట్టడం శు భపరిణామమన్నారు. ఇది ముమ్మాటికీ బీఆర్ఎస్ పార్టీ సాధించిన ఘనవిజ యమని చెప్పారు. ఈ బిల్లుకు తాము సంపూ ర్ణంగా మద్దతు ప్రకటిస్తున్న ట్టు చెప్పారు. పదేండ్ల కేసీఆర్ పాలనలో ఎన్నడూ ప్రాజెక్టులను అప్పగిం చలేదన్నారు. ప్రస్తుత ప్రభుత్వం సంతకాలు చేసి వచ్చిందని చెప్పారు. కృష్ణా జలాలు వాస్తవాలు అనే పుస్తకంలో అన్నీ అవాస్త వాలే రాశారని, అందులోనే సమాధా నాలున్నాయన్నారు. ఇరిగేషన్ సెక్రరీ రాహుల్ బొజ్జా రాసిన లేఖలను కోట్ చేస్తూ చదివి వినిపించే ప్రయత్నం చేశారు. నీటి వాటాల పంపకాలపై కేంద్రానికి ఇప్పటి వరకు 27 లేఖలు రాసినట్టు హరీశ్ రావు చెప్పారు.ఏక పక్షంగా అవకాశం ఇవ్వడం బాధాకరం. ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించబో మని తీర్మానిం చడం బీఆర్ఎస్ పార్టీ ఘనవిజయం, నల్లగొండలో సభ పెట్టినం కనుకనే తీర్మానం పెట్టారని మేం భావిస్తున్నం. రాహుల్ గాంధీని కూడా అమేథీలో చెప్పుతో కొట్టినట్టే మరి.. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడిన మాటలను రికార్డులను తొలగించాలి.. రికార్డుల నుంచి తొలగించాలి. అలాంటి పదాలు అసెంబ్లీలో మాట్లాడకూడదు అని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. పదేండ్ల కేసీఆర్ పాలనలో ప్రాజెక్టులను అప్పగిం చలేదు..ఇప్పుడు మీరు సంతకం పెట్టి వచ్చింద్రు..తీర్మానం గురించి మాట్లాడే ముందు. ప్రాజెక్టులు అప్పగించ బోమనే విషయాన్ని తీర్మానం చేయడం శు భపరిణామం..కృష్ణ వాస్తవాలు అనే పుస్తకంలో అన్నీ అవాస్తవాలే చెప్పారన్నారు.

మంగళవారం
13 ఫిబ్రవరి 2024
జర్నలిస్ట్ వార్త
తెలుగు దినపత్రిక
అనుక్షణం ప్రజలపక్షం...
RNI NO :Title-Code :-TELTEL02102

# జగన్ ఇచ్చిన ఆఫర్‌పై బీజేపీ హైకమాండ్ తర్జన భర్జన ?




తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు మూడు రోజుల కిందట అమిత్ షా, జేపీ నడ్డాలతో ఢిల్లీలో సమావేశం అయ్యారు. ఈ భేటీ తెలుగుదేశం పార్టీ ఎన్డీఏలో చేరిక అంశంపై మాత్రమేనని ప్రత్యేకంగా చెప్పాల్సినపని లేదు.ఆయన ఢిల్లీలో ఉండగానే జగన్ పరుగున ఢిల్లీకి వెళ్లి ప్రధానితో భేటీ అయ్యారు. వెంటనే .. వైసీపీ అధినేత జగన్ ఎన్డీఏలో చేరుతారన్న అంశంపై కొంత కాలంగా ఢిల్లీ వర్గాల్లో విస్తృతంగా ప్రచారం లో ఉంది. అయితే రాజకీయ సిద్ధాంతాలు, ఓటు బ్యాంకుల పరంగా చూస్తే.. బీజేపీ, జగన్ పొత్తులు అనేవి సరిపడవు. అదే చేస్తే రాజకీయంగా జగన్మోహన్ రెడ్డి ఆత్మహత్య చేసుకున్నట్లేనని ఎక్కువ మంది విశ్లేషిస్తున్నారు.జగన్ మోహన్ రెడ్డి ప్రదాన ఓటు బ్యాంక్ ముస్లింలు, దళితులు. వీరిలో బీజేపీపై వ్యతిరేకత ఎక్కువగా ఉంటుంది. ఇప్పుడు బీజేపీతో జగన్మోహన్ రెడ్డి కలిస్తే వారిలో ఓ పది శాతం కాంగ్రెస్ వైపు మళ్లినా జగన్ కు జరిగే నష్టాన్ని అంచనా వేయడం కష్టం. కానీ రాజకీయాల సమీకరణాలు కేవలం ఈ ఓటు బ్యాంక్ రాజకీయాల మీదనే ఆధారపడి ఉండవు. అంతకు మించిన ఎక్స్ ట్రా అంశాలు కూడా ఉంటాయి అందుకే జగన్మోహన్ రెడ్డి ఎన్డీలో చేరేందుకు తన ఆసక్తిని బీజేపీ హైకమాండ్ ముందు పెట్టారని చెబుతున్నారు.టీడీపీ, జనసేనతో కలిసి బీజేపీ ఎన్నికలకు వెళ్తే ఆ తర్వాత తాను ఎదుర్కొబోయే రాజకీయ పరిణామాలను ఊహించడం కష్టమని.. అలాంటి కష్టం రాకుండా ఉండాలంటే.. ఖచ్చితంగా మూడో సారి కేంద్రంలో అధికారంలోకి వస్తున్న బీజేపీ అండ ఉండాలని జగన్ గట్టిగా భావిస్తున్నారు. అందుకే.. రాజకీయంగా ఏపీలో తనకు నష్టం జరిగినా సరే.. బీజేపీ అండ ఉండేందుకు ఎన్డీఏలో చేరేందుకు సిద్ధమయ్యారని రాజకీయవర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇదే విషయాన్ని ప్రధానమంత్రి ముందు ప్రతిపాదించారని.. ఇక బీజేపీ నిర్ణయం తీసుకోవాల్సి ఉందని చెబుతున్నారు.

## ఆ టెక్నాలజీతో యుద్ధరంగంలో ఎక్కడ దాక్కున్నా పసిగట్టి ధ్వంస్తామంటున్న చైనా



బీజింగ్: యుద్ధరంగాన్ని సమూలంగా ప్రభావితం చేయగల అద్భుత టెక్నాలజీని ఆవిష్కరించినట్టు చైనా తెలిపింది. అత్యాధునిక ఎలక్ట్రానిక్ వార్‌ఫేర్ టెక్నాలజీలో తిరుగులేని విజయం సాధించామని పేర్కొన్నది.'యుద్ధరంగంలో ఎక్కడ దాక్కున్నా పసిగట్టి ధ్వంసం చేయగలం' అని ప్రకటించింది.భవిష్యత్తులో యుద్ధాల్లో ఎలక్ట్రానిక్స్‌దే కీలకపాత్ర అని భావిస్తున్నారు. దీంతో ఈ రంగంపై దృష్టిపెట్టిన చైనా శాస్త్రవేత్తలు.. యుద్ధరంగంలో శత్రువు ఎక్కడ దాక్కున్నా పసిగట్టి నాశనం చేయగల సాంకేతికతను అభివృద్ధి చేసినట్టు బీజింగ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ తెలిపింది. ఈ సాంకేతికత శత్రువుల ఎలక్ట్రానిక్ సిగ్నళ్లను అడ్డుకొని నాశనం చేస్తుందని తెలిపింది.

## తెలంగాణలో పలువురు ఐపీఎస్‌ల బదిలీ

హైదరాబాద్: రాష్ట్రంలో 12 మంది ఐపీఎస్‌లు బదిలీ జరిగింది. ఈ మేరకు సోమవారం తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు బదిలీ కాగా, సుధీర్‌బాబును హైదరాబాద్ మల్టీజోన్ ఐజీగా నియమించారు.
ఇక రాచకొండ సీపీగా తరుణ్‌జోషిని నియమించారు.
రామగుండం సీపీగా ఎం శ్రీనివాసులు, సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ సీపీగా జోయల్ డేవిస్, సీఐడీ డీఐజీగా నారాయణ నాయక్, టీఎస్‌ఆర్‌టీసీ విజిలెన్స్ ఎస్పీగా అపూర్వరావు, హైదరాబాద్ ఈస్ట్‌జోన్ డీసీపీగా గిరిధర్, హైదరాబాద్ సౌత్‌వెస్ట్ డీసీపీగా ఉదయ్‌కుమార్‌రెడ్డి, జోగులాంబ డీఐజీగా ఎల్ఎస్ చౌహాన్, హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్ డీసీపీగా సాధన రష్మి, పోలీస్ అకాడమీ డిప్యూటీ డైరెక్టర్‌గా మురళీధర్‌లు బాధ్యతలు చేపట్టనున్నారు.

## 'అవసరమైతే ఉద్యోగం మానేస్తాం.. కానీ..'

### ఐటీ ఉద్యోగుల సంచలన నిర్ణయం



కొవిడ్ పరిణామాల్లో ఐటీ పరిశ్రమలో పెనుమార్పులు చోటుచేసుకున్నాయి. ఇందులో ప్రధానమైంది పూర్తిగా ఇంటి నుంచే పని (వర్క్ ఫ్రమ్ హోమ్) చేయడం. వారంలో కొన్ని రోజులపాటు ఇంటి నుంచి పనిచేయడం కొవిడ్ ముందునుంచే ఉంది.
అయితే కరోనా సమయంలో ఐటీ ప్రాజెక్టులకు ఆటంకం ఏర్పడకుండా, పూర్తిగా ఇంటి నుంచే పనికి అనుమతించారు.
కరోనా కేసుల తీవ్రత తగ్గుముఖం పట్టిన తర్వాత పలు సంస్థలు క్రమంగా కార్యాలయాలు తెరిచాయి. ఉద్యోగులను కార్యాలయాలకు రావాల్సిందిగా ఇప్పటికే చాలా కంపెనీలు తమ ఉద్యోగులకు మెయిళ్లు పంపాయి. కానీ రోజూ ఆఫీస్‌కు వచ్చి పనిచేయడానికి ఉద్యోగులు విముఖత చూపుతున్నారని తేలింది. ప్రతిరోజూ తప్పనిసరిగా కార్యాలయానికి రావాల్సిందిగా సంస్థలు ఆదేశిస్తే ఉద్యోగం మారడానికి సైతం సిద్ధపడుతున్నట్లు కొన్ని సర్వేలు చెబుతున్నాయి.
వర్క్? ఫ్రం హోం నుంచి వర్క్ ఫ్రమ్ ఆఫీస్ మాడ్యూల్‌కు మారాలంటే మెజారిటీ ఉద్యోగులు భయంతో ఉన్నట్లు తెలిసింది. ఈ విధానానికి హఠాత్తుగా మారడం సాధ్యం కాదని తాజా సర్వేలో పాల్గొన్న వారిలో 69 శాతం మంది స్పష్టం చేశారని స్టాఫింగ్ సొల్యూషన్స్ హెచ్‌ఆర్ సర్వీస్ ప్రొవైడర్ జీనియస్ కన్సల్టెంట్స్ రిపోర్ట్? తెలిపింది.
కేవలం 25 శాతం మంది మాత్రమే వర్క్? ఫ్రం హోం చేయడానికి సిద్ధంగా ఉన్నట్టు సర్వే వెల్లడించింది. బ్యాంకింగ్ ఫైనాన్స్, ఎడ్యుకేషన్?, ఎఫ్?ఎంసీజీ, హాస్పిటాలిటీ, హెచ్?ఆర్? సొల్యూషన్స్, ఐటీ, ఐటీఈఎస్?, తయారీ వంటి రంగాల్లో పనిచేసే 1,213 మందిని పరిగణించి గతేడాది అక్టోబర్ 26 నుంచి నవంబర్ 30 వరకు రిపోర్ట్? తయారు చేశారు. ఆఫీసుకు రమ్మని ఆదేశించడం వల్ల రాజీనామాలు పెరిగే అవకాశం ఉందని రిపోర్ట్? అంచనా వేసింది. 12 శాతం మంది రాజీనామాలను ప్రధాన సమస్యగా భావించలేదు. 82 శాతం మంది వర్క్ ఫ్రమ్ హోమ్ ద్వారా ఉద్యోగ అవకాశాలు పెరుగుతున్నాయని పేర్కొన్నారు.
కంపెనీలు ఫ్లెక్సిబిలిటీకి అవకాశం ఇవ్వాలని చాలా మంది ఉద్యోగులు అభిప్రాయపడ్డారు. ఇంటితోపాటు ఆఫీసు నుంచీ పనిచేయడానికి అనుమతించాలని కోరారు. ముఖ్యంగా ఆఫీసు నుంచి ఇల్లు దూరం ఉన్న వారికి మినహాయింపులు ఉండాలని 56 శాతం మంది అన్నారు. దీనికి విరుద్ధంగా, 33 శాతం మంది మాత్రం మినహాయింపులు అవసరం లేదన్నారు.

## అసెంబ్లీ నుంచి నేరుగా మేడిగడ్డకు..

### సందర్శనకు అంతా సిద్ధం




హైదరాబాద్: కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మించిన మేడిగడ్డ (లక్ష్మీ) బ్యారేజీని రాష్ట్ర ప్రజాప్రతినిధుల బృందం మంగళవారం సందర్శించనుంది.
ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతోపాటు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు బస్సుల్లో అక్కడికి వెళ్లనున్నారు. ఉదయం 10 గంటలకు అసెంబ్లీ ప్రారంభం కాగానే.. 10.15 వరకు సభలో పాల్గొంటారు. అనంతరం అసెంబ్లీ నుంచి బస్సుల్లో నేరుగా మేడిగడ్డకు బయలుదేరి మధ్యాహ్నం 3 గంటల వరకు అక్కడికి చేరుకుంటారు. రెండు గంటలపాటు సైట్ విజిట్, పవర్ పాయింట్ ప్రజంటేషన్ (పీపీటీ) ఉంటుంది. కార్యక్రమం పూర్తయ్యాక సాయంత్రం 5 గంటలకు హైదరాబాద్‌కు తిరిగి రానున్నారు.

నిర్మాణ లోపాలు ఎత్తి చూపేందుకు మేడిగడ్డ బ్యారేజీని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలందరినీ ప్రభుత్వ ఖర్చుతో తీసుకెళ్తామని శాసనసభలో సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. ఇందుకోసం 40 బస్సులను ఏర్పాటు చేస్తామన్నారు. ఈ నేపథ్యంలో బ్యారేజీ దెబ్బతిన్న ప్రాంతానికి చేరుకొనే విధంగా అధికారులు చదును పనులు పూర్తి చేయించారు. వ్యూపాయింట్ ప్రాంగణం వద్ద 3 వేల మంది కూర్చునే విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు. అక్కడే నిర్మాణ లోపాలపై పీపీటీ, సభ నిర్వహించే అవకాశం ఉంది. భద్రతపరంగా ఆయా మార్గాల్లో పోలీసు అధికారులు ప్రయాణించి పరిశీలించారు. రహదారులు, కల్వర్టులను బాంబు స్క్వాడ్ తనిఖీ చేస్తోంది.

## మనీలాండరింగ్ కేసు

### ఫరూక్ అబ్దుల్లాకు ఈడీ సమన్లు



న్యూఢిల్లీ:నేషనల్ కాన్ఫరెన్స్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి ఫరూక్ అబ్దుల్లాకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ తాజాగా సమన్లు జారీ చేసింది. జమ్మూకశ్మీర్ క్రికెట్ అసోసియేషన్‌కు సంబంధించి నిధుల దుర్వినియోగం కేసులో విచారించేందుకు ఈడీ సోమవారం సమన్లు ఇచ్చింది.
రేపు (మంగళవారం) తమ ముందు విచారణకు హాజరు కావాలని పేర్కొంది. గత నెల జనవరి 11న కూడా ఈడీ ఫరూక్ అబ్దుల్లాకు సమన్లు జారీ చేయటం గమనార్హం. దేశంలో పార్లమెంట్ సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఫరూక్ అబ్దుల్లాకు రెండో సారి ఈడీ సమన్లు రావటంపై పార్టీ కార్యకర్తల్లో తీవ్ర చర్చ జరగటం గమనార్హం.ఇక.. 2004 నుంచి 2009 వరకు జమ్మూకశ్మీర్ క్రికెట్ అసోసియేషన్‌కు సంబంధించి నిధులు పక్కదారి పట్టాయని ఫరూక్ అబ్దుల్లాపై ఆరోపణలు పెద్ద ఎత్తున వ్యాపించాయి. ఈ క్రమంలో సీబీఐ రంగంలోకి దిగి.. ఆయనపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టి ఛార్జిషీట్ దాఖలు చేసింది. మనీలాండరింగ్ అంశం కావడంతో సీబీఐ ఛార్జిషీట్ ఆధారంగా ఈడీ విచారణ చేపట్టింది. క్రికెట్ అసోసియేషన్‌లోని కొందరు ఆఫీస్ బేరర్‌లతో పాటు ఇతరుల బ్యాంకు నిధులు మళ్లినట్లు ఈడీ గుర్తించింది.జమ్మూకశ్మీర్ క్రికెట్ అసోసియేషన్ చెందిన బ్యాంకు అకౌంట్ల నుంచి నగదు విత్‌డ్రా అయినట్లు ఈడీ విచారణలో నిర్ధారించింది. దీంతో 2022లో ఫరూక్‌పై సీబీఐ అభియోగాలు మోపింది. శ్రీనగర్ లోక్‌సభ ఎంపీ ఉన్న సమయంలో ఫరూక్ అబ్దుల్లా ఆ రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్‌కు 2001 నుంచి 2012 వరకు అధ్యక్షుడిగా విధులు నిర్వర్తించారు. అదే సమయంలో ఫరూక్ అబ్దుల్లా.. తన అధికారాలను దుర్వినియోగం చేశారని ఆరోపణలు? వెల్లువెత్తాయి. బీసీసీఐ స్పాన్సర్‌గా ఉన్న ఈ అసోసియేషన్‌లో నిధులు పక్కదారి పట్టేలా నియమకాలు జరిగాయని కూడా ఈడీ వెల్లడించింది.


## ప్రత్యక్ష ఎన్నికలకు దూరం..

### రాజ్యసభకు సోనియా!




ఢిల్లీ: వృద్ధాప్యం, అనారోగ్య కారణాలతో కాంగ్రెస్ మాజీ చీఫ్ సోనియా గాంధీ ప్రత్యక్ష రాజకీయాలకు దూరం కానున్నట్లు సమాచారం. సోనియాను రాజ్యసభకు పంపాలని పార్టీ అగ్ర నాయకత్వం యోచిస్తునట్లు తెలిసింది.లోక్‌సభ ఎన్నికలకు ముందు పలు కీలక నిర్ణయాలు తీసుకుంటున్న ఏఐసీసీ.. సోనియాను రాజస్థాన్ నుంచి రాజ్యసభకు పంపించాలని కాంగ్రెస్ పావులు కదుపుతోంది. ఇటీవల సోనియా గాంధీని కలిసిన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క.. ఖమ్మం నుంచి పోటీ చేయాలని కోరిన సంగతి తెలిసిందే.ఇక సోనియా గాంధీ ప్రాతినిథ్యం వహిస్తున్న రాయ్ బరేలి నుంచి ప్రియాంక గాంధీ లోక్‌సభ ఎన్నికల బరిలో ఉంటారని సమాచారం. రాయ్ బరేలి నుంచి ప్రియాంక గాంధీ పోటీలో ఉంటే ఉత్తరాదిలోని కీలక రాష్ట్రంలో విపక్ష కూటమికి అనుకూల వాతావరణం నెలకొనే అవకాశం ఉందని కాంగ్రెస్ వర్గాలు భావిస్తున్నాయి.

# రఘురామకృష్ణం రాజుకు కొత్త భయం



నరసాపురం ఎంపీ రఘురామకృష్ణం రాజు వైసిపి పై గట్టి రివేంజ్ తీర్చుకోవాలని చూస్తున్నారు. గత ఎన్నికల్లో నరసాపురం నుంచి వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందారు.గెలిచిన ఆరు నెలలకే పార్టీకి దూరమయ్యారు. వైసీపీకి రెబల్ గా మారారు. గోకరాజు గంగరాజు కుటుంబం వైసీపీలో చేరడం, హై కమాండ్ తనకు ఆశించిన స్థాయిలో ప్రాధాన్యత ఇవ్వకపోవడం, విజయసాయిరెడ్డి పెత్తనం పెరగడం వంటి కారణాలతో రఘురామ కృష్ణంరాజు వైసీపీ నాయకత్వంపై తిరుగుబాటు చేశారు. గత నాలుగు సంవత్సరాలుగా వైసీపీ నాయకత్వంపై విరుచుకుపడుతూ వస్తున్నారు. అటు జగన్ సైతం రఘురామరాజు పై కేసులు నమోదు చేయడమే కాదు సొంత నియోజకవర్గంలో పర్యటించకుండా చేశారు. దానికి బదులు తీసుకోవాలని రఘురామ భావిస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో నరసాపురం నుంచి ఎంపీగా గెలుపొంది సత్తా చాటాలని చూస్తున్నారు. ప్రస్తుతం రఘురామ మూడు పార్టీలకు అనుకూలంగా ఉన్నారు. జాతీయస్థాయిలో బిజెపితో, రాష్ట్రంలో టిడిపి, జనసేనకు అత్యంత సన్నిహితుడిగా మెలుగుతున్నారు. ఆ మూడు పార్టీలను ఒకే తాటి పైకి తేవడానికి రఘురామకృష్ణం రాజు చాలా వరకు ప్రయత్నించారు. ఇప్పుడు ఈ మూడు పార్టీలు కలవడంతో తాను అనుకున్నది సాధించి తీరుతానని రఘురామ భావిస్తున్నారు. కానీ ఆయన ఆశలపై బిజెపి హై కమాండ్ నీళ్లు చల్లినట్లు తెలుస్తోంది. నరసాపురం నుంచి బిజెపి కొత్త అభ్యర్థిని బరిలో దించనున్నట్లు సమాచారం. ఇది రఘురామకృష్ణం రాజుకు కలవరపాటుకు గురి చేసే అంశం. బిజెపికి బలమైన నియోజకవర్గంలో నరసాపురం పార్లమెంట్ స్థానం ఒకటి. గతంలో ఇదే నియోజకవర్గం నుంచి కృష్ణంరాజు ప్రాతినిధ్యం వహించారు. కేంద్ర మంత్రి కూడా అయ్యారు. ఒకవేళ టిడిపి, జనసేనతో పొత్తు కుదిరితే బిజెపి కోరుకునే స్థానం ఇది ఒకటి. ఇప్పటికే పొత్తు కుదిరిపోయిందని వార్తలు వస్తున్నాయి. దీంతో ఈ స్థానం బిజెపికి కేటాయిస్తారని టాక్ నడుస్తోంది. అదే జరిగితే బిజెపిలో చేరి రఘురామకృష్ణంరాజు ఎంపీ టికెట్ దక్కించుకుంటారని అంతా భావించారు. కానీ ఇక్కడే ట్విస్ట్. తెరపైకి పాక వెంకట సత్యనారాయణ అనే నేత పేరు బయటకు వచ్చింది. ఆయనే బిజెపి అభ్యర్థి అవుతారని ప్రచారం జరుగుతోంది. దీంతో రఘురామకృష్ణంరాజు ఒక్కసారిగా షాక్ కు గురైనట్లు తెలుస్తోంది.

# కేసిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం



సంగెం, ఫిబ్రవరి 12(జర్నలిస్ట్ వార్త): సంగెం మండల కేంద్రంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చోల్లేటి మాధవరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నేతలు అంబేద్కర్ సెంటర్ వద్ద సోమవారం కేసిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కేసీఆర్ అసెంబ్లీకి రాకుండా మాట్లాడిన అనుచిత వ్యాఖ్యలకు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ మండల అధ్యక్షులు అచ్చ నాగరాజు, సీనియర్ నాయకులు జనగాం రమేష్, మెట్టుపల్లి రమేష్, చింతలపల్లి మాజీ సర్పంచ్ ఇండ్ల రవికుమార్, గవిచేర్ల ఎంపిటిసి గూడ సంపత్ రెడ్డి, మడత కేశవులు మాజీ సర్పంచులు గుండేటి ఎల్లయ్య, ఏనుభూతుల సదయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు గాలి చేరాలు, గ్రామ యూత్ అధ్యక్షులు గుండేటి రాజేష్, దుడ్డు రాజు, మెరుగు మల్లేశం, వడ్లకొండ శ్రీనివాస్, దమెరుప్పుల వీరేష్, మెట్టుపల్లి భాస్కర్, జున్న రాజ్ కుమార్, గుల్లపల్లి చంద్రశేఖర్, ఎండి షకిల్, మెట్టుపల్లి బాబు, నమిడ్ల ఏలియా, గొల్లపల్లి పార్టీ అధ్యక్షులు సమ్మయ్య, జున్న రాజు, కావటి రాజు, పెంతల ప్రభాకర్, బాషిపాక సదయ్య, చేవ్వ మొగిలి, వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# గత ప్రభుత్వ అక్రమాలపై విచారణ జరపాలి

– హెచ్ఎండీఏలో ఉద్యోగిని పట్టుకుంటే పెద్దోళ్లు బయటకు వస్తున్నారు

–ఈ అవినీతిలో ఎవరున్నారో బయటపెట్టాలి: కోదండరెడ్డి

–ప్రతిపక్ష నేతను సభకు రమ్మని అడగాల్సిన దుస్థితి: జగ్గారెడ్డి



సాక్షి, హైదరాబాద్: గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన అన్ని అక్రమాలపై విచారణ జరపాలని ఏఐసీసీ కిసాన్‌సెల్ వైస్‌చైర్మన్ ఎం.కోదండరెడ్డి డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమాన్ని ప్రతిసారీ చేసింది కాంగ్రెస్ నేతలయితే, కేసీఆర్ కుటుంబం సెంటిమెంట్‌ను వాడుకుని రాష్ట్రాన్ని దోచుకుందని ఆయన ఆరోపించారు. సోమవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ నాగరిగారి ప్రీతం, ఫిషర్‌మెన్ చైర్మన్ మెట్టు సాయికుమార్‌లతో కలిసి ఆయన మాట్లాడుతూ, హెచ్ఎండీఏలో ఉద్యోగిని అవినీతి నిరోధక శాఖ పట్టుకుంటే పెద్దోళ్లు బయటకు వస్తున్నారని అన్నారు. ఈ శాఖను కేసీఆర్ కుమారుడు కేటీఆర్ నిర్వహించిన నేపథ్యంలో ఈ అవినీతిలో ఎవరెవరు ఉన్నారన్నది బట్టబయలు చేయాలని కోరారు. ఏకకాలంలో రైతు రుణమాఫీ చేసిన చరిత్ర తమదని, తెలంగాణ రైతాంగానికి కూడా రుణమాఫీ చేస్తామని, రైతుల అప్పుల వివరాలు సేకరించే పనిలో ప్రభుత్వం ఉందని చెప్పారు.

నాడు పోపో అంటే...

నేడు రా.. రా అంటున్నారు: జగ్గారెడ్డి

ధరణి పోర్టల్ లోపాలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయని, రైతులకు ఉపయోగపడని ధరణిని రద్దు చేయాలని రాహుల్‌గాంధీనే చెప్పారని టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు జగ్గారెడ్డి అన్నారు. రాష్ట్రంలో తొమ్మిదేళ్ల తర్వాత అసెంబ్లీలో మూడున్నర గంటలపాటు చర్చ జరిగిందని, అసెంబ్లీలో ఏం జరుగుతోందన్నది తెలంగాణ ప్రజలకు ఇప్పుడు అర్థమవుతోందన్నారు.

# నూతన బాధ్యతలు చేపట్టిన ఎస్సై సాయి ప్రసన్నకుమార్



పాలకుర్తి, ఫిబ్రవరి 12(జర్నలిస్ట్ వార్త): వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఇటీవల జరుగుతున్న బదిలీల్లో భాగంగా సోమవారం సాయి ప్రసన్నకుమార్ పాలకుర్తి ఎస్సై బాధ్యతలు స్వీకరించారు. వరంగల్ ఇంతెజార్ గంజ్ ఎస్సైగా భాద్యతలు నిర్వర్తించి ప్రస్తుతం పాలకుర్తి ఎస్సైగా విధుల్లో చేరారు. ఈ సందర్భంగా జనగామ డీసీపీ, వర్ధన్నపేట ఏసీపీలను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం పాలకుర్తి సోమేశ్వర లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సై సాయి ప్రసన్నకుమార్ మాట్లాడుతూ ప్రజలు గమనించాల్సింది ఒక్కటే, ప్రజా పరిరక్షణ కొరకు పని చేస్తున్న పోలీసుల సేవలు ఉపయోగించుకోవాలని సూచించారు. పాలకుర్తి మండల పరిధిలోని ప్రజలకు ఏమైనా సమస్యలు ఉంటే పోలీసులను ఆశ్రయించాలన్నారు. సమస్య వచ్చినప్పుడు ఆవేశంలో తప్పుడు నిర్ణయాలు తీసుకోకుండా, పోలీసులను ఆశ్రయించి రాజీ మార్గాన్ని ఎంచుకోవడం సురక్షితమన్నారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన వారిని పోలీస్ సిబ్బంది స్వాగతం పలికారు. మండల పరిధిలోని వివిధ పార్టీల రాజకీయ నేతలు వారిని మర్యాదపూర్వకంగా కలిశారు.

# రాయపర్తి ఎస్సై బాధ్యతలు చేపట్టిన సందీప్ కుమారు



రాయపర్తి, ఫిబ్రవరి 12(జర్నలిస్ట్ వార్త): రాయపర్తి మండలం నూతన ఎస్సైగా వడ్డె సందీప్ కుమార్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. బాధ్యతలు చేపట్టడానికి విచ్చేసిన వారికి పోలీస్ సిబ్బంది స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిధిలో ప్రజలు ఎలాంటి చట్ట వ్యతిరేఖ పనులకు పాల్పడవద్దని అన్నారు. లా అండ్ ఆర్డర్ సమస్యలు తలెత్తకుండా బాధ్యతలు నిర్వర్తిస్తున్న పోలీస్ అధికారులకు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ ప్రాంతంలో ఇటీవల సోషల్ మీడియా ద్వారా ప్రచారమౌతున్న ప్రచారాలకు ప్రజలు గాబరాపడాల్సిన అవసరం లేదన్నారు. ఒకవేళ మండల పరిధిలో ఎవరైనా అనుమానితులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.

# తాటిచెట్టు పైనుంచి జారిపడ్డ గీత కార్మికుడు



పాలకుర్తి, ఫిబ్రవరి 12(జర్నలిస్ట్ వార్త): పాలకుర్తి మండలం విస్నూర్ గ్రామానికి చెందిన బాలగాని బిక్షపతి (65) అనే వ్యక్తి సోమవారం ప్రమాదవశాత్తూ తాటిచెట్టు పైనుంచి జారిపడ్డ ఘటన చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం బిక్షపతి వృత్తిరీత్యా కల్లుగీత కొరకు తాటిచెట్టు ఎక్కి ప్రమాదవశాత్తూ జారిపడ్డారు. ప్రమాదాన్ని గమనించిన తోటి గీత కార్మికులు సంఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రున్ని చికిత్సా నిమిత్తం హైదరాబాద్ ఆసుపత్రికి తరలించారు. ప్రమాద సంఘటన తెలుసుకున్న మోకుదెబ్బ రాష్ట్ర అధికార ప్రతినిధి కమ్మగాని వెంకటేశ్వర్లు ప్రమాదానికి గురైన బిక్షపతికి వెంటనే ప్రభుత్వం నుండి వచ్చే తక్షణ సహాయ ఎక్స్గ్రేషియా విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# తెలంగాణ జలాలను ఆంధ్రకు అమ్ముకున్నారు

– కిసాన్ సెల్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్ రావు



వర్ధన్నపేట, ఫిబ్రవరి 12(జర్నలిస్ట్ వార్త): రొయ్యల పులుసుకు తెలంగాణ జలాలను ఆంధ్రకు అమ్ముకున్నారని కిసాన్ సెల్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్ రావు ఆరోపించారు. సోమవారం వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై బైఠాయించి ధర్నాకు దిగారు. నల్గొండ జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ తలపెట్టనున్న బహిరంగ సభను నిరసిస్తూ కాంగ్రెస్ శ్రేణులు ఆందోళనకు చేపట్టారు. కెసిఆర్ దిష్టిబొమ్మకు చేపల పులుసు తినిపించి అనంతరం దిష్టిబొమ్మ దగ్దం చేశారు. కెసిఆర్ చేసిన తప్పుకు తెలంగాణ రైతాంగానికి తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆరోపించారు. జగన్ సర్కారుతో రూపాయి కారు ఒప్పందం వల్లే కృష్ణా జలాలు దారి మళ్లించారన్నారు. బీఆర్ఎస్ పార్టీ నేతలు చేసిన తప్పు కప్పిపుచ్చుకోవడానికి కాంగ్రెస్ పార్టీ పాలనపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఈ నిరసన కార్యక్రమంలో స్థానిక నేతలు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ కు వినతి సమర్పించిన తండావాసులు


– ఎల్లమ్మగడ్డ తండాను గ్రామపంచాయతీ చేయాలని విజ్ఞప్తి



పాలకుర్తి, ఫిబ్రవరి 12(జర్నలిస్ట్ వార్త): పాలకుర్తి మండలం అయ్యాంగారిపల్లి గ్రామశివారులోని ఎల్లమ్మగడ్డ తండాను ప్రత్యేక గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ శివలింగయ్య కు బాధితులు మొర పెట్టుకున్నారు. సోమవారం జనగామ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ సెల్ కార్యక్రమానికి తండా వాసులు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఎల్లమ్మగడ్డ తండా చుట్టు పక్క తండాలైన బాబునగర్ తండా, దుర్గయ తండా, వెంకటి తండాలను కలుపుతూ ఎల్లమ్మగడ్డను గ్రామ పంచాయితీ చేయాలని కోరుతూ కలెక్టర్ కు వినతి సమర్పించారు. గత ప్రభుత్వ పాలన సమయంలో పలు తండాలను పంచాయతీలుగా రూపొందించారు. ఆ సమయంలో వారి తండా వాసుల అభిప్రాయాలతో పని లేకుండా అధికారులు వ్యవహరించారని ఆరోపిస్తున్నారు. ఇప్పటి ప్రభుత్వమైనా తమ మొర ఆలకించి ఆ తండాను ప్రత్యేక గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. లేని యెడల ఆ తండాను బొమ్మెర గ్రామ పంచాయితీలో విలీనం చేయాలని కోరారు. వచ్చే స్థానిక ఎన్నికల సమయం వరకైనా వారి విజ్ఞప్తి నెరవేరేలా చూడాలని కలెక్టర్ ని కోరారు. ఈ కార్యక్రమంలో బి రమేష్, బి నరేష్, ఎల్ రాజేందర్, బి వెంకన్న, బి బిక్కు, బి యాకయ్య, ఎల్ సురేష్, బి రవి, ఎల్ రమేష్, జి బిక్కు, బి చిరంజీవి, కిషన్, బి రాజు, బి బిచ్చు, బి శ్రీనివాస్, ఎల్ సునీల్, ఎల్ లచ్చిరాం తదితరులు పాల్గొన్నారు.

# భూ తగాదాలో వ్యక్తిపై దాడి

– క్షతగాత్రున్ని చికిత్సా నిమిత్తం ఆసుపత్రికి తరలింపు



పాలకుర్తి, ఫిబ్రవరి 12(జర్నలిస్ట్ వార్త): పాలకుర్తి మండలం లక్ష్మీనారాయణ పురం గ్రామంలో భూతగదా విషయమై సోమవారం ఓ వ్యక్తిపై దాడికి పాల్పడిన ఘటన చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం గుత్తి బిక్షపతి అనే వ్యక్తిపై మజ్జిగ యాదగిరి, తన కొడుకు వీరస్వామి అనే ఇద్దరు దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో బిక్షపతి తీవ్రంగా గాయపడ్డారు. దీంతో క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం హైదరాబాద్ గాంధీ హాస్పటల్ కు తరలించారని స్థానికులు చెబుతున్నారు. ఇట్టి విషయమై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

# త్వరలో ఫాస్టాగ్‌కు గుడ్ బై.. ఇకపై దాని ఆధారంగానే టోల్ చెల్లింపులు!

క్రమంగా జీపీఎస్ ఆధారిత టోల్
పైలట్ ప్రాజెక్ట్, పరీక్షలు జరుపుతున్నాం: ఎన్‌హెచ్‌ఏఐ

%ఖీూఋఋస్త్ర% ఎ న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10: జాతీయ రహదారులపై టోల్ వసూలు కోసం ఇప్పుడున్న ఫాస్టాగ్ విధానాన్ని మార్చేందుకు కేంద్రం సిద్ధమైంది.ఫాస్టాగ్ స్థానంలో జీపీఎస్ ఆధారిత టోల్ వసూలు పద్ధతిని దశలవారీగా ప్రవేశపెట్టే యోచనలో ఉన్నట్టు కేంద్రం శనివారం ప్రకటించింది.

పైలట్ ప్రాజెక్ట్ ఫలితాలు, వాహనదారుల డాటా ప్రైవసీ సమస్యలు పరిష్కరించాక ముందుకు వెళ్తామని నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా (ఎన్‌హెచ్‌ఏఐ) తెలిపింది. కొన్ని ఎంపిక చేసిన రహదారులపై 'పైలట్ ప్రాజెక్ట్' చేపడుతున్నట్టు జాతీయ రహదారులు మంత్రిత్వ శాఖ కార్యదర్శి అనురాగ్ జైన్ మీడియాకు తెలిపారు. కొత్త విధానం ప్రస్తుతం అభివృద్ధి దశలో ఉందని, అనేక రకాలుగా పరీక్షించాక దేశవ్యాప్తంగా అమల్లో తెస్తామని కేంద్రం ఈ మేరకు తెలిపింది.

ఆటోమేటిక్‌గా టోల్‌ను వసూలు చేసే ఫాస్టాగ్‌ను కేంద్రం 2016లో ప్రవేశపెట్టింది. టోల్ ప్లాజాల వద్ద వాహనాన్ని ఆపి టోల్ చెల్లింపు ప్రక్రియ పూర్తిచేయాలి. దీంతో టోల్ ప్లాజాల వద్ద ట్రాఫిక్ జామ్‌కు దారి తీస్తున్నది. వాహనాల రాకపోకలు నెమ్మదిస్తున్నాయి. దీనిని తప్పించేందుకు కొత్తగా జీపీఎస్ ఆధారిత టోల్ చెల్లింపు విధానాన్ని తీసుకురావాలని కేంద్రం భావిస్తున్నది.



# గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించే ఆహారాలు ఇవే.

## వీటిని తిన్నారంటే పదికాలల పాటు హాయిగా జీవించొచ్చు

నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో నివేదిక ప్రకారం.. 2022లో భారతదేశంలో గుండెపోటు సంభవం 12.5 శాతం?పెరిగింది. మన దేశంలో ప్రతీ యేట 27 శాతం మరణాలు కార్డియోవాస్కులర్ వ్యాధుల వల్ల సంభవిస్తున్నాయి.

గుండె జబ్బుల రోగుల సంఖ్య ఏటా పెరుగుతోంది. ప్రస్తుతం 50 ఏళ్లలోపు వారు కూడా గుండె సమస్యలతో బాధపడుతున్నారు. గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించాలంటే.. ఆహారం నుంచి జీవనశైలి వరకు పలు మార్పులు చేసుకోవాలంటున్నారు ఆరోగ్య నిపుణులు. అవేంటో తెలుసుకుందాం..

అనారోగ్యకరమైన జీవనశైలి, బయటి ఆహారానికి అలవాటు పడడం, వ్యాయామం పట్ల విముఖత వంటివి గుండె జబ్బుల ప్రమాదాన్ని పెంచుతాయి. గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడానికి ఈ కింది ఆహారాలు తీసుకోవాలి. పాలకూర, మెంతికూర, బచ్చలికూర వంటి ఆకు కూరల్లో విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఫోలేట్ అధికంగా ఉండే కూరగాయలను తినడం వల్ల నాడీ వ్యవస్థ పనితీరు మెరుగుపడుతుంది. ఇది గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఇందులో బి విటమిన్లు, పొటాషియం కూడా ఉంటాయి. ఇవి రక్తపోటును అదుపులో ఉంచుతాయి. స్ట్రోక్ ప్రమాదాన్ని తగ్గిస్తాయి. బ్లూబెర్రీస్, స్ట్రాబెర్రీలు, రాస్ప్బెర్రీస్ వంటి పండ్లలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇటువంటి పండ్లు ఆక్సీకరణ ఒత్తిడి తగ్గిస్తాయి. ఇవి గుండె, మెదడు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. స్ట్రోక్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది.



ఓట్స్, మొక్కజొన్న, దాలియా, క్వినోవా, బార్లీ, బ్రౌన్ రైస్ వంటి ధాన్యాలలో ఫైబర్, విటమిన్లు, ఖనిజాలు ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి. ఇవి చెడు కొలెస్ట్రాల్ స్థాయిలు, ఊబకాయం, అధిక రక్తపోటు ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. ఇవన్నీ గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి.

బాదం, అవిసె గింజలు, వాల్‌నట్స్, చియా గింజలు వంటి గింజలు గుండెకు మేలు చేస్తాయి. ఇందులో విటమిన్లు, ఖనిజాలు, ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ ఉంటాయి. అవి శారీరక మంటను తగ్గిస్తాయి. శరీరంలో రక్త ప్రసరణను మెరుగుపరుస్తాయి. స్ట్రోక్ ప్రమాదాన్ని తగ్గిస్తాయి.

చేపలను తినడం ద్వారా గుండె జబ్బుల ప్రమాదాన్ని సులభంగా తగ్గించుకోవచ్చు. సముద్ర చేపలలో ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు ఉంటాయి. ఇవి శరీరంలో శోథ నిరోధక పదార్థాలుగా పనిచేస్తాయి. ఇది రక్తం గడ్డకట్టడాన్ని నివారిస్తుంది. చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించి, గుండెను రక్షిస్తుంది.




# రక్తాన్ని పలుచగా చేసి ఆహారాలు ఇవే.. వీటిని తింటే జన్మలో గుండె జబ్బులు రావు!

: మనిషి ఆరోగ్యంగా ఉండడానికి శరీరంలోని అవయవాలు సక్రమంగా పనిచేయాల్సి ఉంటుంది. బాడీలోని పార్ట్స్ సరైన పద్ధతిలో పనిచేయడానికి రక్తం కీలక పాత్ర పోషిస్తుంది కాబట్టి మనిషి ఆరోగ్యానికి రక్తప్రసరణ వ్యవస్థ కూడా కీలక పాత్ర పోషిస్తుంది.రక్త ప్రసరణ సాఫీగా సాగితేనే రక్తం పల్చగా ఉంటేనే వ్యాధుల బారిన పడకుండా ఉంటారు. అంతేకాకుండా గుండెపోటు, మధుమేహం, అధిక రక్తపోటు ప్రాణాంతక వ్యాధుల బారిన పడకుండా ఉంటారు. అయితే ఆధునిక జీవనశైలి కారణంగా చాలామందిలో అనేక రకాల గుండె సమస్యలు వస్తున్నాయి.ప్రస్తుతం చాలామంది వైద్యులు గుండె సమస్యలు రాకుండా రక్తాన్ని పలుచగా చేసేందుకు ఖరీదైన ఔషధాలను సూచిస్తున్నారు. అయినప్పటికీ కొంతమందిలో రక్తం ఎప్పటిలాగా చిక్కగానే ఉంటుంది. దీని కారణంగా మళ్ళీ దీర్ఘకాలిక వ్యాధుల బారిన పడాల్సి వస్తుంది. అయితే ఇలాంటి సమస్యతో బాధపడుతున్న వారు ప్రతిరోజు ఆరోగ్య నిపుణులు సూచించిన కొన్ని ఆహారాలను తీసుకుంటే రక్తం పలుచగాను అలాగే దీర్ఘకాలిక వ్యాధుల బారిన పడకుండా ఉంటారని వారు అంటున్నారు.రక్తాన్ని పలుచగా చేసేందుకు సాల్మన్ చేపలు కీలక పాత్ర పోషిస్తాయి ఇందులో ఒమేగా త్రీ ఫ్యాటీ యాసిడ్లు అధిక మోతాదులో లభిస్తాయి కాబట్టి ఇప్పటికే గుండె సమస్యలు, రక్తం ఎక్కువగా చిక్కగా ఉన్నవారు వీటిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల మంచి ఫలితాలు పొందుతారు. దీంతోపాటు మాకేరెల్, సార్డినెస్ వంటి సముద్రపు జాతికి చెందిన చేపలను తీసుకోవడం వల్ల కూడా రక్తాన్ని పల్చగా చేసుకోవచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. వీటిలో ఉండే కొన్ని రసాయనాలు శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ ను కూడా సులభంగా కరిగిస్తాయి. కాబట్టి అధిక కొలెస్ట్రాల్ సమస్యలతో బాధపడుతున్న వారు తప్పకుండా వారానికి ఒక్కసారైనా ఈ చేపలను తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. అలాగే రక్తాన్ని పల్చగా చేసేందుకు అల్లం కూడా కీలక పాత్ర పోషిస్తుంది. ఇందులో సాలిసైలేట్, ఆస్పిరిన్ వంటి రసాయన లక్షణాలు అధిక మోతాదులో లభిస్తాయి కాబట్టి దీనిని ప్రతిరోజు ఆహారంలో వినియోగించడం వల్ల మంచి ఫలితాలు పొందుతారు. అంతేకాకుండా అల్లం గుండె ఆరోగ్యాన్ని పెంచేందుకు కూడా ఎంతగానో సహాయపడుతుంది. దీంతోపాటు వెల్లుల్లిని ప్రతిరోజు తీసుకోవడం వల్ల కూడా రక్తం పలుచగా తయారవుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

# ఈ ఒక్కటి తింటే జీవితంలో కిడ్నీ సమస్యలు రావు..



%సీజన్ మారుతున్న సమయంలో జాగ్రత్తగా ఉండకపోతే పొడి చర్మం, చుండ్రు సమస్యలు వెంటాడుతాయి. అయితే ఈ సమస్యను సులభంగా వదిలించుకోవచ్చంటున్నారు నిపుణులు.

ఏడాది పొడవునా మార్కెట్‌లో లభించే పండ్లలో నిమ్మకాయ ఒకటి. నిమ్మకాయలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. విటమిన్ సి చర్మం కొల్లాజెన్ ఏర్పడటానికి సహాయపడుతుంది. ఫలితంగా చర్మం త్వరగా వృద్ధాప్యంలోకి అడుగుపెట్టదు. కణాల గాయం నయం చేయడంలో కూడా సహాయపడుతుంది. కాబట్టి రోజువారీ ఆహారంలో నిమ్మకాయ తీసుకుంటే చర్మం డల్ గా కనిపించదు.

నిమ్మరసంలో సిట్రిక్ యాసిడ్ ఉంటుంది. ఇది స్కాల్ప్ కరుకుదనాన్ని తొలగిస్తుంది. సిట్రిక్ యాసిడ్ చుండ్రును తొలగించడానికి సహాయపడుతుంది. కాబట్టి నిమ్మరసాన్ని రెగ్యులర్‌గా తలకు పట్టించడం వల్ల చుండ్రు నుంచి బయటపడవచ్చు. నిమ్మకాయలు రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో, రక్తపోటు ప్రమాదాన్ని తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తుంది.



జీర్ణ సమస్యలకు నిమ్మకాయను 'సూపర్ హీరో' అంటారు. నిమ్మరసం మలబద్ధకాన్ని నివారిస్తుంది. అంతేకాకుండా నిమ్మకాయ శరీరంలో పేరుకుపోయిన టాక్సిన్లను తొలగిస్తుంది. ఫలితంగా జీర్ణశక్తి పెరుగుతుంది. బరువు తగ్గే విషయానికి వస్తే నిమ్మకాయలకు మించిన మరో ఆప్షన్ లేదు. నిమ్మకాయలో పెక్టిన్ ఉంటుంది. ఇది ఆకలిని నియంత్రిస్తుంది. నిమ్మకాయలోని ఫ్లేవనాయిడ్లు జీవక్రియను పెంచుతాయి. ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుంది.



మూత్రపిండాలను ఆరోగ్యంగా ఉంచడంలో నిమ్మకాయ కూడా కీలక పాత్ర పోషిస్తుంది. నిమ్మరసం మూత్రం పరిమాణం, %జూ౧% ను పెంచుతుంది. ఫలితంగా కిడ్నీలో రాళ్లు ఏర్పడే అవకాశాలు చాలా వరకు తగ్గుతాయి. క్యాన్సర్ రాకుండా ఉండాలంటే డైలీ డైట్ లో విటమిన్ డి ఎక్కువగా ఉండే ఆహారాన్ని తీసుకోవడం చాలా ముఖ్యం. కాబట్టి రోజువారీ ఆహారంలో ఆరెంజ్ జ్యూస్, స్ట్రాబెర్రీలు, గుడ్లు తీసుకోవడం మంచిది.

నిమ్మకాయలో ఉండే విటమిన్ సి రోగనిరోధక శక్తిని పెంపొందించడానికి సహాయపడుతుంది. ఫలితంగా ఫ్లూ, జలుబుతో బాధపడే అవకాశం తగ్గుతుంది. అదనంగా, నిమ్మకాయలో యాంటీ బాక్టీరియల్, యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయని అధ్యయనాలు చెబుతున్నాయి. అంతేకాకుండా, నిమ్మలోని సిట్రిక్ యాసిడ్ హృదయ సంబంధ సమస్యల



# బట్టతలకు విరుగుడు మంత్రం.. ఈ స్మార్ట్ డివైజ్!

బట్టతల మీద జుట్టు మొలిపించుకోవడం కోసం జనాలు నానా తంటాలు పడుతుంటారు. జుట్టు రాలడాన్ని అరి కట్టడానికి రకరకాల నూనెలను ఉపయోగిస్తుంటారు. మందు మాకులు వాడుతుంటారు.బట్టతలను దాచుకోవడానికి ఇబ్బందిగా ఉన్నప్పటికీ కొందరు విగ్గులు వాడుతుంటారు.బట్టతలపై జుట్టు కోసం ఇకపై ఇన్ని తంటాలు అక్కర్లేదు. హెల్మెట్‌లా కనిపించే ఈ పరికరాన్ని తలకు తొడుక్కుంటే చాలు. ఆరు నెలల్లోనే ఇది ఫలితాలను చూపించడం మొదలుపెడుతుంది. ఆస్ట్రియాకు చెందిన 'నియోస్టెమ్' కంపెనీ ఇటీవల ఈ పరికరాన్ని 'హెయిర్‌లాస్ ప్రివెన్షన్ వెయిరబుల్' పేరుతో మార్కెట్‌లోకి విడుదల చేసింది.

రోజూ అరగంట సేపు దీన్ని తలకు తొడుక్కుంటే, ఇది తలపైనున్న మూలకణాలను ఉత్తేజితం చేసి, జుట్టు రాలిపోయిన చోట తిరిగి జట్టు మొలిపిస్తుందని దీని తయారీదారులు చెబుతున్నారు. దీనిని వాడటం వల్ల దుష్ఫలితాలేవీ ఉండబోవని కూడా వారు చెబుతున్నారు. దీని ధర 899 డాలర్లు (రూ. 74,734).

# త్వరలో 'మసూద'మూవీకి ప్రీక్వెల్..

2022 లో థియేటర్స్ లో విడుదల అయిన 'మసూద' మూవీ ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే..ఈ మూవీలో యంగ్ హీరో తిరువీర్ బలగం ఫేమ్ కావ్య కళ్యాణ్ రామ్ జంటగా నటించారు.

సీనియర్ హీరోయిన్ సంగీత ముఖ్య పాత్రలో నటించింది. ఎలాంటి అంచనాలు లేకుండా రిలీజైన ఈ హారర్ థ్రిల్లర్ మూవీ అద్భుత విజయం సాధించింది. ఈ సినిమాకి కలెక్షన్లు కూడా బాగానే వచ్చాయి. ఇదిలా ఉంటే ప్రేక్షకులను ఎంతగానో అలరించిన ఈ సినిమాకి ప్రీక్వెల్ తీయనున్నట్లు ప్రొడ్యూసర్ రాహుల్ యాదవ్ నక్కా తాజాగా వెల్లడించారు.. భూతద్దం భాస్కర్ నారాయణ సినిమా ట్రైలర్ లాంచ్ ఈవెంట్ లో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. కొత్త టాలెంట్ ని ఎంకరేజ్ చేస్తే.. ఫ్రెష్ సినిమాలు వస్తాయని అందుకే తాను కొత్త వాళ్లను తీసుకుంటాను అన్నారు. 'భూతద్దం భాస్కర్ నారాయణ' సినిమా ట్రైలర్ లాంచ్ ఈవెంట్ లో ఆసక్తికర విషయాలు పంచుకున్నారు.



"కొత్త టాలెంట్ వస్తోంది. అదే నా బిగెస్ట్ సపోర్ట్. కొత్త ప్రొడ్యూసర్లు, కొత్త డైరెక్టర్లు మరియు కొత్త రైటర్లు వచ్చినప్పుడు తాజా విషయాలు బయటికి వస్తాయి. రిస్క్ ఎక్కువ తీసుకుంటారు. సినిమా ఇలానే తీయ్యాలి, అలానే తియ్యాలి అనే నోషన్స్ ఏమీ ఉండవు. ఈ రూల్స్ పాటించాలి అనేవి ఉండవు. భయం తెలియకుండా ధైర్యం వస్తుంది. ఐదేళ్ల తర్వాత నాకు భయం వస్తుందేమో..ఇలాంటి సినిమాలు అప్పుడు తియ్యలేనేమో.. కొత్త వాళ్లు వస్తే కంటెంట్ వస్తుంది. అలా చూసినప్పుడు నాకు నిజంగా ఆనందం కలుగుతుంది. ఇక ఈ సినిమాకి డైరెక్టర్.. మైథాలజీని కూడా ఫిక్షనలైజ్ చేశాడు. మైథాలజీనే ఫిక్షనల్.. అలాంటి దాంట్లో కూడా కొత్తగా రాశాడు" అని చెప్పారు. అయితే 'ఏజెంట్ %--% 2' సినిమా తీస్తే ఎవరితో కలిసి తీస్తారు? అని అడిగిన ప్రశ్నకు రాహుల్ ఆయన ఇలా సమాధానమిచ్చారు "ఏజెంట్ %--% 2 మూవీ ఎవరు చేయాలి అనేది సినిమా నిర్ణయిస్తుంది. స్వరూప్ దాని మీద వర్క్ చేస్తున్నారు. 6 నెలల నుంచి స్క్రిప్ట్ వర్క్ అవుతుంది. స్వరూప్ వేరే సినిమా చేయాలి. నేను వేరే సినిమా చేయాలి. 'మసూద' ప్రీక్వెల్ కూడా ప్లాన్ చేస్తున్నాం. అది ఎప్పుడు అవుతుందో తెలీదు. కాబట్టి 'ఏజెంట్ %--% 2'కు ఏడాదిన్నర పట్టొచ్చు" అని ఆయన క్లారిటీ ఇచ్చారు.



# సాయిపల్లవి రాసిన మొదటి ప్రేమలేఖ!

ఫిదా సినిమాతో బాన్సువాడ భానుమతిగా సందడి చేసిన?అల్లరి పిల్ల సాయిపల్లవి( కి ఓ లవ్ స్టోరీ ఉందండోయ్.. లవ్ ఎట్ ఫస్ట్ సైట్ కి వయసుతో సంబంధం లేదు.ఇంతకూ ఈ అమ్మడు లవ్ లెటర్ ఎప్పుడు రాసిందనుకుంటున్నారు. సరిగ్గా ఏడో తరగతి చదవే టైంలోనట.తన మొదటి, చివరి ప్రేమలేఖ గురుంచి సాయిపల్లవి ఏమన్నదంటే.. 'నేను రాసుకున్న ప్రేమలేఖ ఇప్పటికీ గుర్తుంది. అదే నా చివరి ప్రేమలేఖ కూడా అనుకోండి. అప్పుడు నేను ఏడో తరగతి చదువుతున్నాను. ఆ వయసులో స్కూల్లో ఓ అబ్బాయి బాగా నచ్చాడు. ఆ విషయాన్ని అతడికి ఎలా చెప్పాలో తెలియక లవ్ లెటర్ రాశాను. కానీ ఆ లెటర్ ఆ అబ్బాయికి ఇచ్చే ధైర్యం నాలో లేదు. అందుకే ఇవ్వలేక పోయాను. ఇంట్లోనే ఉండిపోయింది. ఓ రోజు ఆ లెటర్ ఇంట్లో వాళ్లు చూశారు. బాగా తిట్టారు.. కొట్టారు. దీంతో మళ్లీ అలాంటి లెటర్ల జోలికి వెళ్లడం మానేశాను. ఆ తిట్లు..దెబ్బలు ఇంకా బాగా గుర్తున్నాయి.

ఆ వయసులో అలాంటి లేఖ ఎలా రాయగలిగాను అని ఇప్పటికీ ఆశ్చర్యంగా అనిపిస్తుంది. ఇప్పుడా సంఘటన తలుచుకుంటే నవ్వొస్తుంది. ఆ పనిచేసింది నేనేనా? అని ఆశ్చర్యంగా కలుగుతుంది. జీవితంలో గుర్తుంచుకునే సంఘటనలు ఇలాంటి మెమోరీసే అనిపిస్తుంది' అని తెలిపింది

## వైరల్‌గా మారిన రకుల్ ప్రీత్ సింగ్ వెడ్డింగ్ కార్డు..

### ఎంతబాగుందో మీరే చూడండి.

ఒకానొక టైం లో టాలీవుడ్ లో స్టార్ హీరోయిన్ గా రాణించింది రకుల్ ప్రీత్ సింగ్. స్టార్ హీరోల లు అంటే ముందుగా ఈ అమ్మడినే హీరోయిన్ గా ఫిక్స్ చేసేవారు దర్శకనిర్మాతలు.ఇక ఇప్పుడు ఈ చిన్నది టాలీవుడ్ లో లు తగ్గించేసింది. బాలీవుడ్ పై ఎక్కువ ఫోకస్ పెట్టింది. ఇదిలా ఉంటే రకుల్ ప్రీత్ సింగ్ ఇపుడు పెళ్లి పీటలెక్కడానికి రెడీ అవుతుంది. రకుల్ ప్రీత్ సింగ్ ప్రముఖ నిర్మాత జాకీ భగ్నానిని వివాహం చేసుకోనుంది. ఈ ఇద్దరూ గతకొన్నాళ్ళుగా చట్టపట్టాలేసుకు తిరుగుతున్నారు. చాలా సార్లు ఈ ఇద్దరూ మీడియా కంట కూడా పడ్డారు. ఇప్పుడు వీరి పెళ్లికి సంబంధించిన ఓ ఫోటో వైరల్‌గా మారింది.రకుల్ ప్రీత్ సింగ్, జాకీ భగ్నానీ చాలా సంవత్సరాలుగా ఒకరినొకరు డేటింగ్ చేస్తున్నారు. ప్రేమ విషయాన్ని గోప్యంగా ఉంచారు ఈ జంట. ఇప్పటి వరకు రకుల్ పెళ్లి గురించి ఎక్కడా మాట్లాడలేదు. ఈ మధ్య కాలంలో వీరి పెళ్లికి సంబంధించిన పలు హల్‌చల్ చేస్తున్నాయి. ఫిబ్రవరి 21న రకుల్ పెళ్లి జరగనుందని తెలుస్తోంది. వీరి వివాహ వేడుక గోవాలో జరగనుందని తెలుస్తోంది. ఈ పెళ్లిలో బంధువులు, అత్యంత సన్నిహితులు మాత్రమే పాల్గొంటారట..ఆ తర్వాత ముంబైలో ఘనంగా రిసెప్షన్ నిర్వహించేందుకు ప్లాన్ చేస్తున్నారు.






## కొత్త పనితో ఆడియన్స్ ముందుకు రాబోతున్న సమంత..

: టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత ప్రస్తుతం.. ఆరోగ్యం పై దృష్టి పెట్టి సినిమాలకు బ్రేక్ ఇచ్చి, రెస్ట్‌తో పాటు ట్రీట్మెంట్ తీసుకుంటున్న సంగతి తెలిసిందే.

'మయోసైటిస్' వంటి అరుదైన రోగంతో బాధ పడుతున్న సమంత.. చికిత్స తీసుకుంటూనే, ఆ రోగంతో బాధ పడుతున్న వారికి ధైర్యం చెప్పేలే, మయోసైటిస్ పై అవగాహన కల్పించేలా పోస్టులు పెడుతుంటుంటారు. అంతేకాదు, ఇండియాలో మయోసైటిస్ కి అంబాసదర్ గా పని చేస్తున్నారు. ఇప్పుడు మరో పని కూడా చేసేందుకు సమంత సిద్ధమయ్యారు.

తన కొత్త పని గురించి సమంత తెలియజేస్తూ ఓ వీడియో రిలీజ్ చేశారు. ఈ వీడియోలో సమంత మాట్లాడుతూ.. "నేను మళ్ళీ పని చేయడం మొదలుపెట్టబోతున్నాను. ఎవరు ఊహించని విధంగా నేను ఒక హెల్త్ పాడ్‌కాస్ట్‌ని స్టార్ట్ చేయ


బోతున్నాను. ఇది నేను ఎంతో ఇష్టంతో చేయబోతున్న పని. నెక్స్ట్ వీక్ నుంచి ఈ పాడ్‌కాస్ట్ స్టార్ట్ అవుతుంది. ఇక ఈ పాడ్‌కాస్ట్ మీలో చాలామందికి ఉపయోగపడతాయి" అంటూ సమంత పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట వైరల్ గా మారింది.

# రెబల్ స్టార్‌తో జతకట్టనున్న రష్మిక..



వంగా స్పిరిట్ అనే చిత్రాన్ని తెరకెక్కించినట్లు ఇప్పటికే వెల్లడించారు. ఈ చిత్రంలో రెబల్ స్టార్ ?ప్రభాస్ హీరోగా నటించనున్నారు. ఈ నేపథ్యంలో స్పిరిట్ మూవీకి సంబంధించిన ఓ వార్త నెట్టింట తెగ వైరలవుతోంది. ఈ సినిమాలో ప్రభాస్ సరసన రష్మికను ఎంపిక చేయనున్నట్లు టాక్ వెండితెరపై కనిపించలేదు. దీంతో ఈ జంటను స్క్రీన్‌పై చూసేందుకు అభిమానులు ఎంతో ఆసక్తి ఎదురు చూస్తున్నారు.

కాగా.. ఈ సినిమా షూటింగ్ సెప్టెంబర్ 2024లో ప్రారంభిస్తామని సందీప్ రెడ్డి వంగా ఇప్పటికే వెల్లడించారు. ఈ చిత్రంలో ప్రభాస్ లా ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫీసర్ పాత్రను పోషించనున్నట్లు తెలుస్తోంది. ప్రభాస్ ప్రస్తుతం 'కల్కి 2898 ఏడీ' సినిమాతో బిజీగా ఉన్నారు. ఈ మూవీ సమ్మర్‌లో థియేటర్లలో



%ఇటీవలే యానిమల్‌తో బ్లాక్‌బస్టర్ హిట్ కొట్టిన కన్నడ బ్యూటీ, నేషనల్ క్రష్ రష్మిక. ఈ చిత్రంలో రణ్‌బీర్ కపూర్ సరసన నటించింది. టాలీవుడ్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా డైరెక్షన్‌లో వచ్చిన ఈ చిత్రం గతేడాది డిసెంబర్‌లో థియేటర్లలో రిలీజైంది.

బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు రాబట్టింది. అయితే ఈ సినిమాపై పెద్దఎత్తున విమర్శలు వచ్చినప్పటికీ.. కలెక్షన్స్‌పై ఎలాంటి ప్రభావం చూపలేదు. ప్రస్తుత యానిమల్ మూవీ నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ అవుతోంది. ఓటీటీలో కూడా టాప్‌లో దూసుకెళ్తోంది.

అయితే యానిమల్ తర్వాత సందీప్ రెడ్డి

వినిపిస్తోంది. అయితే దీనిపై ఇప్పటి వరకు ఎలాంటి అధికారిక ప్రకటనైతే రాలేదు. కానీ సోషల్ మీడియాలో వైరలవుతోన్న ఈ వార్త నిజం కావాలని ప్రభాస్ ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. ఎందుకంటే రష్మిక, ప్రభాస్ ఇప్పటివరకు

సందడి చేయనుంది. ఈ చిత్రంలో దీపికా పదుకొణె, అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్ ప్రధాన పాత్రలు పోషించారు. ఆ తర్వాత మారుతి డైరెక్షన్‌లో 'ది రాజా సాబ్' నటించనున్నారు. మరోవైపు రష్మిక మందన్నా పుష్ప-2 చిత్రంలో నటిస్తోంది.